నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 19, డిసెంబర్ 2023 పేజీలు: 04

# ఎమ్మెల్సీ బరిలో డాక్టర్ కోట రాంబాబు

- పొంగులేటి భట్టి కోసం ఎమ్మెల్యే రేసు నుండి నిష్క్రమణ
- పొంగులేటి ఆశయ సాధనలో కీలక పాత్ర
- భట్టి విక్రమార్క గెలుపు కోసం విశేషం కృషి
- ఈ సారైనా డాక్టర్ కోట రాంబాబు కల నెరవేరేనా?



ఫోకస్ న్యూస్, డిసెంబర్ 18-మధిర:

మాజీ ఎంపీ ప్రస్తుత మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధిర నియోజకవర్గ ప్రధాన అనుచరుడు డాక్టర్ కోటా రాంబాబు ఎమ్మెల్సీ అభ్యర్థి రేసులో ఉన్నాడని ప్రచారం జరుగుతోంది ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందభి మోగించి అధికారాన్ని చేదికించు కుంది అందులోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కెసిఆర్ ప్రభుత్వం పడగొడతానంటూ పట్టుబట్టి ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకరని శపథం చేసిన నేపథ్యంలో ఆయన అనుచరులు ఆ సవాల్‌ని నెరవేర్చడంలో మిగతా 2లో..

# ఇంటి కలలు ఇకనైనా తీరేనా..?



## మళ్లీ తెరపైకి ఇందిరమ్మ ఇండ్లు..

ఫోకస్ న్యూస్, హైదరాబాద్-డిసెంబర్ 18:

**కొత్తగా అధికారంలోకి** వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తమ హయాంలో పేదలకు ఇండ్ల వసతి కల్పనకు అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పునరుద్ధరించేందుకు నిర్ణయించింది. అయితే ఈ పథకాన్ని అమలు చేసేందుకు గతంలో కాంగ్రెస్ హయాంలో ఉన్న హౌసింగ్ శాఖ ను గత బీఆరెస్ ప్రభుత్వం రద్దుచేసి, ఆర్అండ్ బీ శాఖలో విలీనం చేసింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం హౌసింగ్ శాఖను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించాలని భావిస్తున్నదని సమాచారం. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల ఆర్థిక సాయంతో అమలు చేయనున్న ఇందిరమ్మండ్ల పథకాన్ని పర్యవేక్షణ చేసేందుకు హౌసింగ్ శాఖను పునరుద్ధరించడం లేదా ప్రత్యామ్నాయ నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం దిశగా ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తున్నది. హౌసింగ్ శాఖ పునరుద్ధరణతోనే ఇందిరమ్మైన స్కీం అమలుకు మెరుగైన అవకాశాలు ఉంటాయనే అభిప్రా యాలు ఉన్నాయి. గతంలో గృహ నిర్మాణ శాఖలో 500 మంది వరకు ఉన్న సిబ్బందిని ఆ శాఖను రద్దు చేసి ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేశారు. హౌసింగ్‌ను ఆర్అండ్‌బీలో కలిపారు. ఉన్న సిబ్బందిలో కొంతమం ది పదవీ విరమణ చేశారు. మండలాల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతుల్లో నియమించిన సిబ్బందిని ఇంటికి పంపించారు. ఇప్పుడు హౌసింగ్ శాఖను ప్రభుత్వం మళ్ళీ పునరుద్ధరించిన పక్షంలో అందుబాటులో ఉన్న మిగతా 2లో..

- గృహ నిర్మాణ శాఖ పునరుద్ధరణ
- లేదా ప్రత్యేకంగా నోడల్ వ్యవస్థ!
- సమాలోచనల్లో సర్కారు పెద్దలు
- రేషన్‌కార్డుల జారీకీ రంగం సిద్ధం
- అనర్హుల కార్డులు తొలగింపు
- కార్డుల్లో కొత్త పేర్ల నమోదు
- పేద ప్రజల్లో హర్షాతిరేకాలు

## మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అరెస్ట్‌పై ఉత్కంఠ

- అల్లర్లు సృష్టించకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్
- పోలీస్ స్టేషన్ ముందు నేతల నిరసన, స్వల్ప ఘర్షణ
- నన్ను చంపేందుకు కుట్ర: గువ్వల ఆరోపణ

2లో..





# ఎమ్మెల్సీ బరిలో డాక్టర్ కోట రాంబాబు

(మొదటిపేజీ తరువాయి..)

కీలక పాత్ర పోషించారు అందులోనూ మధిర నియోజకవర్గం నుండి ఆయన ప్రధాన అనుచరుడుగా పేరుపొందిన డాక్టర్ కోట రాంబాబు గతంలో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ పోటీ చేశారు.ఈ ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్కను అధిష్టానం నిర్ణయించడంతో పొంగులేటి మాట కోసం అభ్యర్థి రేసు నుండి స్వచ్ఛందంగా తప్పుకొని ఎలాంటి భేషజాలం లేకుండా మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.అంతేకాక గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు వచ్చిన సుమారు పాతికవేల ఓటు బ్యాంకును నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించి తన ఓటు బ్యాంకును మల్లు భట్టి విక్రమార్క గెలుపు కోసం మళ్ళించారు.గతంలో బట్టి విక్రమార్కకు మూడుసార్లు సుమారు రెండు మూడు వేలు మెజార్టీ మాత్రమే వచ్చేది కానీ ఈ అసెంబ్లీ ఎన్నికలలో సుమారు 30 వేలకు పైచిలుకు మెజార్టీ ఓటు బ్యాంకును బట్టి విక్రమార్క సాధించడంలో డాక్టర్ కోట రాంబాబు క్రియాశీలక పాత్ర పోషించారని నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద చర్చ సాగింది.జిల్లాలో కూడా డాక్టర్ కోటా రాంబాబు అతిపెద్ద సామాజిక వర్గానికి ప్రతినిధి కావడం విశేషం జిల్లాలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తుమ్మల పొంగులేటి బట్టి ముగ్గురు రాష్ట్ర మంత్రివర్గంలో క్రియాశీలక చోటు సంపాదించారు.ఇప్పుడు జరిగిన ఎన్నికలలో డాక్టర్ కోటా రాంబాబు చేసిన కృషిని గౌరవించి రాబోయే రోజుల్లో జరగబోయే పంచాయితీ పార్లమెంట్ మున్సిపాలిటీ జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించడంలో డాక్టర్ కోట రాంబాబు తోడ్పాటు కచ్చితంగా అవసరమని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను సాధించాలంటే ఆయనకు అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులు సామాజిక వర్గం ఓటు బ్యాంకును కాంగ్రెస్ పార్టీకి మళ్లించడంలో ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని ప్రచారం సాగుతోంది ముగ్గురు మంత్రులు రాష్ట్రస్థాయిలో క్రియాశీలక నాయకులుగా ఉండటం వలన డాక్టర్ కోట రాంబాబు సామాజిక వర్గానికి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం ముగ్గురు మంత్రులు కల్పిస్తే సామాజిక వర్గాల పరంగా మాట్లాడే విపక్షాలకు కళ్లెం వేసినట్లుగా ఉంటుందని కూడా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కచ్చితంగా జిల్లా యంత్రాంగం రాష్ట్ర పార్టీ నాయకత్వం డాక్టర్ కోటా రాంబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చే అంశంపై చర్చించి అవకాశం ఇస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయం పడుతున్నారు.

# ఇంటి కలలు ఇకనైనా తీరేనా!

(మొదటిపేజీ తరువాయి..)

పాత సిబ్బందితో పాటు కొత్తగా మరికొందరినీ నియమించాల్సిన అవసరం కనిపిస్తుంది. రిటైర్డ్ ఉద్యోగు ల కంటే నూతన నియామకాల ద్వారా హౌసింగ్ శాఖకు కావాల్సిన సిబ్బందిని తీసుకొని ఇండ్ల స్కీమ్‌ను సమర్ధవం తంగా ముందుకు నడిపించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు..



### దశాబ్దం కాలంగా ఇళ్ళ కోసం పేదల ఎదురుచూపులు..

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల అనంతరం కొత్తగా గ్రామాల్లో పట్టణా ల్లో ఇండ్ల మంజూరు మంజూరు జరగ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన డబల్ బెడ్ రూమ్ స్కీం ఆచర ణలో విఫలమవడంతో మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల తరహా పథకమే మంచిదనే వాద న బలపడింది. సొంత జాగా ఉన్న లబ్ధిదారులకు 3 లక్షల ఆర్థిక సహాయా న్ని మూడు దఫాలుగా అమలు చేస్తామ ని గతంలో బీఆర్ఎస్ సర్కారు చెప్పిం ది. తొలి విడతగా నియోజకవర్గానికి మూడు వేల చొప్పున 119 నియోజ కవర్గాలలో 3లక్షల 57వేల ఇళ్లను మంజూరు చేసింది. లబ్ధిదారుల ఎంపికను చేపట్టింది. కొందరికి ప్రొసీడింగ్స్ కూడా జారీ చేసింది. ఎన్నికల్లో బీఆరెస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు వీటి పరిస్థితి ఏంటన్నదానిపై కొత్త ప్రభుత్వం స్పష్టతనివ్వాల్సి ఉన్నది.

### కాంగ్రెస్ కట్టినవే 18 లక్షల ఇళ్లు..

గతంలో వైఎస్ ప్రభుత్వ హయాంలో అత్యధికంగా తెలంగాణలో 14 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పూర్తి చేశారు. అనంతరం 2014 వరకు కొనసాగిన కాంగ్రెస్ ప్రభుత్వాలు మరో నాలుగు లక్షల ఇండ్లు నిర్మించాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తొమ్మిదిన్నర ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ స్కీం ద్వారా లక్షన్నర ఇళ్లను కూడా పూర్తి చేయలేకపోయింది.

### దశాబ్దం తర్వాత రేషన్ కార్డులు..

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డులు మినహా మళ్లీ కొత్తగా రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్లలో రేషన్ కార్డులను కొత్తగా మంజూరు చేయలేదు. దీంతో లక్షలాదిమంది కొత్తగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. దీంతోపాటు కొందరు తమ పాత కార్డులో కొత్త కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి కుటుంబాల నుంచి వేరుపడిన వారు, కొత్తగా వివాహం చేసుకున్నవారు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని లక్ష ఇరవై ఐదు వేల రేషన్ కార్డు దరఖాస్తులు పౌరసరఫరాల శాఖకు అందాయి.

రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల 14 వేల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో అంత్యోదయ అన్న యోజన పథకం కింద 5.62 లక్షల కార్డులు ఉన్నాయి. అన్నపూర్ణ పథకం కింద 5.21 కార్డులు ఉన్నాయి. అటు ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేసే ముందు అనర్హులను గుర్తించే ప్రక్రియ కూడా చేపట్టనుంది. కార్డు దారులలో ఇప్పటికే 12 శాతం మంది రేషన్ సరుకులు తీసుకోవడం లేదని వారి కార్డులను తొలగించాల్సిన విషయమై కూడా కసరత్తు చేయనున్నారు. 9.88 లక్షల మంది కార్డుదారులు రేషన్ తీసుకోవడం లేదని పౌసరఫరాలశాఖ గుర్తించింది. వీరి కార్డులను కొనసాగించాలా లేదా అన్న విషయాన్ని సీఎం, క్యాబినెట్ దృష్టికి కి తీసుకెళ్లాలని పౌసరఫరాలశాఖ నిర్ణయించింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను చేపట్టడంతో పేద వర్గాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం త్వరలోనే అప్లికేషన్లు స్వీకరించాలని నిర్ణయించింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో సైతం కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కసరత్తు చేపట్టాలని అధికారులకు సూచించారు.

### రేషన్ లబ్ధిదారులు 2.85 కోట్ల మంది

రాష్ట్ర జనాభా 3.95 కోట్లు కాగా వీరిలో 2.85 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణలో 71. 47 శాతం మంది ప్రజలు ఆహార భద్రత కార్డుల పరిధిలో ఉన్నారని పౌరసరఫరాల శాఖ పేర్కొంది ఇప్పటికే ఉన్న కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చాలని 11.02 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఆరోగ్యశ్రీ సహా పలు సంక్షేమ పథకాలకు ఆహార భద్రతా కార్డు నిబంధన జత చేయడంతో ఆర్థికంగా బలంగా ఉన్న చాలా మంది ఆహార భద్రత కార్డులు కలిగి ఉన్నారు. వీరు రేషన్ తీసుకోవడం లేదని సమీక్షలో తేలింది. కొత్త రేషన్ కార్డును జారీ చేసే ముందు అనరులను రేషన్ తీసు కొని వారిని గుర్తించి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిన పక్షంలో ప్రభుత్వానికి అదనపు భారం కొంత తగ్గవచ్చు అని భావిస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే గువ్వల అరెస్ట్‌పై ఉత్కంఠ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ డిసెంబర్ 18:**

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎన్నికల ఓటమి అనంతరం మొట్టమొదటిసారిగా అచ్చంపేట నియోజకవర్గం వస్తున్న సందర్భంలో జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా పోలీసులు అరెస్టు చేసి పోలీసుల అదుపులోకి తీసుకోవడం పట్ల గులాబీ నేతలు వెల్దండ పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ చౌరస్తా దగ్గరికి గులాబీ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఆదివారం మధ్యాహ్నం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజీపూర్ చౌరస్తా సమీపంలో పార్టీ నాయకుల ముఖ్య సమావేశం ఉంటుందని సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలిపారు. సోమవారం అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నేతలు ఒకే వేదిక ఉంచుకోవడం పట్ల పార్టీల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటాయన్న ముందస్తు ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆయన సతీమణి సోమవారం అచ్చంపేటకు తన వాహనంపై బయలుదేరారు. ఈ విషయం గమనించిన వెల్దండ పోలీసులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆయన సతీమణి అమల బయలుదేరుతున్న వాహనాన్ని ఆపి పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును అరెస్టు చేసిన విషయం అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలియడంతో పెద్ద ఎత్తున వంగూరు పోలీస్ స్టేషన్ దగ్గరికి తరలి వెళ్లారు. మా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజులు తక్షణమే వదిలిపెట్టాల అంటూ పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అక్కడి నుండి గువ్వల బాలరాజు పోలీసుల వాహనంపై హైదరాబాద్కు తరలిస్తున్న క్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పోలీసు వాహనానికి అడ్డుపడి కదలకుండా చేసేందుకు ప్రయత్నించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు పక్కకు దొబ్బేస్తుండడంతో పోలీసులకు, నాయకులకు చిన్నపాటి గర్జన చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11 రోజుల్లో ఇంత అరాచకాలకు పాల్పడుతుందని, కాంగ్రెస్ డౌన్ డౌన్, గువ్వల బాలరాజు అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నిరసన జ్వాలలు వెల్లువెత్తాయి. చివరికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆయన సతీమణి గువ్వల అమల ను పోలీసులు క్షేమంగా హైదరాబాద్ కు పంపించారు.











# గొప్ప మనసున్న ఎంపీటీసీ బెజ్జం మల్లికార్జున్

- ఆ గ్రామంలో ఎవరికైనా ఆడబిడ్డ పుట్టినట్లయితే 3116 తన సొంత డబ్బుతో డిపాజిట్
- మా ఊరి మహాలక్ష్మి...

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 18:**

అమ్రాబాద్ మండల పరిధిలోని దోమల పెంట గ్రామం ఎంపీటీసీ బెజ్జం మల్లికార్జునరావు గ్రామంలో ఎవరికైనా ఆడబిడ్డ కొట్టినట్లయితే వారి సొంత డబ్బులతో 3116 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను వారి కుటుంబానికి అందిస్తారు. ఈ యొక్క పథకం తన సొంత ఆలోచనతో నిర్ణయం తీసుకొని ఈ నిర్ణయాన్ని మొదలుపెట్టి సంవత్సరం పూర్తయింది. అదేవిధంగా ప్రవేశపెట్టినటువంటి మా ఊరి మహాలక్ష్మి పథకం కింద దాదాపు 7 కుటుంబాలకు 3116 రూపాయలు చొప్పున ఫిక్స్ డిపాజిట్ పత్రాలను సోమవారం అమ్రాబాద్ మండల జడ్పిటిసి అనురాధ చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది అని ఎంపీటీసీ మల్లికార్జున్ సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్



అనురాధ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఇటువంటి పథకం ఎక్కడ లేదు దోమల పెంట ఎంపీటీసీ బెజ్జం మల్లికార్జునరావు తన సొంత ఖర్చులతో మావూరు మహాలక్ష్మి అనే పేరు పెట్టి దోమల పెంట గ్రామపంచాయతీ పరిధిలో ఎవరైనా ఆడపిల్లకు జన్మనిస్తే వారికి 3116 రూపాయలు బ్యాంకు నందు పిక్స్ డిపాజిట్ చేసి వారికి ఇవ్వటం చాలా సంతోషం ....ఇలాగే అందరు ప్రజా ప్రతినిధులు ఆలోచించి ఎవరి గ్రామంలో వారు ఇటువంటి స్కీములు ప్రవేశపెడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఇటువంటి మంచి స్కీమును అమలు చేస్తున్న మల్లికార్జున కు తన తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు కార్యక్రమంలో భాగంగా దోమల పెంట గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జయంతిని పురస్కరించుకొని



శివాలయం మందిరం నందు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జడ్పిటిసి అనురాధ పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీమతి అనురాధ గారితో పాటు స్థానిక ఎంపిటిసి బెజ్జం మల్లికార్జునరావు, అమ్రాబాద్ వైస్ ఎంపీపీ ప్రణీత ,ఎక్స్ ఎంపీటీసీలు అలివేల , శంభు శోభ, సుజాత మరియు కాంగ్రెస్ నాయకులు మొయిజ్, గురవయ్య, పార్థసారథి, రవి కుమార్, రాజు, తిరుపతయ్య ,చంద్ర, కటకం వెంకట్, అహ్మద్, యోగి ,చంద్ర ,తిమ్మారెడ్డి మహేష్ ,సల్మాన్ ,చిన్న యోగులు, ఇజ్రాయిల్, పాల్గొన్నారు.



# మిర్యాలగూడ తాగునీటి సమస్యపై గళం విప్పిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 18:**

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల రివ్యూ సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాల గూడ నియోజకవర్గ మరియు పట్టణంలోని తాగునీటి సమస్య లపై మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా వస్తునటువంటి నీరు కలుషితం కావడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతుం డడం జరుగుతుందని. ఈ సమస్యని వెంటనే పరిష్కరించాలని ఆర్‌బి సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలెక్టర్‌ని కోరడం జరిగింది. వెంటనే స్పందించిన మినిస్టర్ గారు త్వరలోనే మిర్యాలగూడ తాగునీటి సమస్యని పరిష్కరిం చాలని డిప్యూటీ కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది.



# బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం

**మాడుగులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్18:**

మండల కేంద్రంలోని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ఆదేశాల మేరకు బి ఎల్ ఓ మరియు బి ఎల్ ఓ సూపర్వైజర్స్ కు మండల పరిధిలోని ఉన్నటువంటి బి ఎల్ ఓ లందరికీ సోమ వారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు యమ్.ఆర్.సి బిల్డింగ్ మాడ్గులపల్లి లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని బి.ఎల్.ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.కె జమీరుద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ కోటేశ్వరి, మాస్టర్ ట్రైనర్స్ రామచంద్రు, వెంకట్ రెడ్డి, సైదులు, శ్రీనివాస్, సూపర్వైజర్స్ అక్తర్ అలీ, రేణుక, దామోదర్ పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ డిసెంబర్ 18**

అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం అంబటి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని ప్రారంభోత్సవ హాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అక్కడ స్వామి వారి గజస్తం భ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు అదేవిధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వాదం పొందారు ఈ కార్యక్ర మంలో దేవస్థాన ఉత్సవ కమిటీ గ్రామస్తులు పాల్గొన్నారు.



## బోనకల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

# గాలి దుర్గారావుకి ఘన సన్మానం

**నేటి ఫోకస్ న్యూస్, డిసెంబర్ 18-బోనకల్లు,ప్రతినిధి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ సిపిఐ వైఎస్ఆర్టిపి పొత్తులో భాగంగా పది అసెంబ్లీ స్థానాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాలు భారీ మెజారిటీతో కైవసం చేసుకోనీ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన భూమిక ఖమ్మం జిల్లా నుంచి పోషించడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ క్యాడర్ను ఉత్తేజపరుస్తూ ఉత్సాహంగా పనిచేసిన జిల్లా వ్యాప్తంగా గల మండల అధ్యక్షులను సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్ర సాద్, టిపిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు,ఖమ్మం టౌన్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో బోనకల్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు ను జిల్లా నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.సత్కారం అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మండలం నుంచి ఉపముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కకి 3700 భారీ మెజార్టీ అందించేందుకు తనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ తన వెన్నంటి ఉన్న టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ కి, మండల జడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబుకి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు,మండల కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల సెల్స్ అధ్యక్షులకు, గ్రామ శాఖ అధ్యక్షులకు, యువ జన కాంగ్రెస్ నాయకులకు కార్య కర్తలకు ఓటర్ మహాశయు లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్య వాదాలు తెలిపారు.ప్రజలు తమ పార్టీపై నమ్మకం ఉంచి భారీ మె జార్టీ అందించడం జరిగిందని వారి ఆశలు, ఆశయాలక నుగు ణంగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా దుర్గారావు తెలియజేశారు.






# ఆదరణ సేవ ఫౌండేషన్‌లో వైయస్ షర్మిల పుట్టినరోజు వేడుకలు

- వైయస్సార్ తెలంగాణ పార్టీ యువజన అధ్యక్షులు గణపారపు మురళి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం

**ఫోకస్ న్యూస్, డిసెంబర్ 18-మధిర:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైయస్ షర్మిల పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నాడు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ యువజన అధ్యక్షులు గణపారపు మురళి ముదిరాజ్ ఆధ్వర్యంలో వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి వైయస్సార్ తెలంగాణ పార్టీ యువజన అధ్యక్షులు గణపారపు మురళి ముదిరాజ్ కి కృతజ్ఞతలు వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల కీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# అచ్చంపేట మున్సిపాలిటీలో నడిరోడ్డుపై షాపులు

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- చూసి చూడనట్టుగా ఉంటున్నా మున్సిపాలిటీ అధికారులు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ డిసెంబర్ 18**

అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కూరగా యల మార్కెట్లో వ్యాపారులు నడిరోడ్డుపై షాపులు పెట్టడం ద్వారా కూర కాయలు తీసుకోవడానికి వచ్చే వాహనదారులు మరియు అటువైపు ఉన్న కాలనీని లోకి పోయే కాలనీవాసుల కు ఇబ్బంది పడుతున్నారు దానిని పట్టించుకునే నాథుడే లేడు మునిసిపాటిలో అధికారులు దైబజారు డబ్బుల కోసం వారిని చూసి చూడకుండా ఉంటున్నారు కావున దీనిపై ఉన్నంత అధి కారులు చర్య తీసుకుని వాహనదారులకు ఇబ్బంది కలగ కుండా చూడాలని కోరుచున్నారు.





# ముగిసిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు

- బాలుర విభాగంలో విజేతగా వరంగల్ జట్టు
- బాలికల విభాగంలో విజేతగా నిజామాబాద్

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 18:**

పట్టణంలోని యతి రాజారావు పార్కులో గత రెండు రోజులు కొనసాగుతున్న అండర్- 17 రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో కొనసాగిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో వరంగల్ విజేతగా నిలవగా, ఆదిలాబాద్ ద్వితీయ స్థానంలో, కరీంనగర్ తృతీయ స్థానంలో నిలిచాయి. బాలికల విభాగంలో నిజామాబాద్ జట్టు విజేతగా నిలవగా, రన్నరప్ గా కరీంనగర్, తృతీయ స్థానంలో వరంగల్ జట్లు నిలిచాయి. విజేతలకు ఎస్జీఎఫ్ఐ రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్, జిల్లా క్రీడా కన్వీనర్ చెడుపల్లి ఐలయ్య, ఎస్ జిఎఫ్ఐ రాష్ట్ర ప్రతినిధుల చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బిలాస్ పూర్ లో 2024 జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు 16 మంది చొప్పున బాలురు, బాలికలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు. క్రీడా ధ్రువపత్రాలు ఎంతో విలువైనవని, ఉన్నత విద్య నభ్యసించేందుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల నిమిత్తం ప్రభుత్వం 2 శాతం క్రీడా కోటా వర్తింప చేస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీఎఫ్ఐ ప్రతినిధులు ప్రేమ్, జలగం రఘువీర్, శంకరయ్య, ముఖర్జీ, ఉస్మాన్, శ్రీనివాస్, ఆయా జిల్లాల క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

- డీపీఎంఓ వనాకర్ రెడ్డి

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 18:**

చాప కింద నీరులా విస్తరిస్తున్న కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ చెప్యాల వనాకర్ రెడ్డి అన్నారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురు బాధితులకు సెల్ఫ్ కేర్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనాకర్ రెడ్డి మాట్లాడుతూ...కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని, వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని కోరారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ సహకరించి శాశ్వత లోపాలు, అంగవైకల్య బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. తొలి దశలోనే చికిత్స అందించడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చన్నారు. కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించి వ్యాధి రహిత డివిజన్ గా తొర్రూరును తీర్చిదిద్దాలని కోరారు. కాటన్, అయోడిన్, హైడ్రోజన్ పెరాక్సైడ్, మల్టీ విటమిన్ టాబ్లెట్లు, కత్తెర, డెటాల్ తో కూడిన సెల్ఫ్ కేర్ కిట్లు బాధితులకు అందిస్తున్నామని దీని ద్వారా పుండ్లు నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, జ్వలిత, ప్రియాంక, మానస, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలు తిరస్కరించినా పద్ధతి మార్చుకోని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు..

**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భారత్ డిసెంబర్ 18**

అచ్చంపేట అంబేద్కర్ ప్రజా భవన్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేట కు వస్తున్న క్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటలిజెంట్ రిపోర్టు ఆధారంగా అతనికి అరెస్టు చేయడం జరిగినది క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేయించారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు ఇది ఏమాత్రం వాస్తవం కాద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయికి తగ్గిన వ్యక్తి గువ్వల బాలరాజు కాదు గువ్వల బాలరాజుకు స్థాయికి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్త సరిపోతుంది అని హెదేవా చేశారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన గువ్వల బాలరాజు తన అధికార మదంతో అంగ బలంతో సొంత పార్టీ నాయకులను తోపాటుగా సామాన్య ప్రజలను కూడా తన హిస్టారీతిగా వ్యవహరిస్తూ భౌతిక దాడులకు దిగడం జరిగినది అదేవిధంగా అక్రమ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు అది నా దగ్గర ఆధారాలతో ఉంది అని చెప్పారు. అదేవిధంగా నల్లమల్ల ప్రాంతంలో ఉన్నటువంటి వనరులన్నీ పూర్తిగా కొల్లగొట్టి తన అక్రమ సంపాదనకు తెరలేపించాడు అని చెప్పారు దానితోపాటే ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే మా ప్రియతమా నేత రేవంత్ రెడ్డి ఆ రోజే గెలిచిన సందర్భంగా కార్యకర్తలందరూ సమన్వయంతో ఉండాలని పిలుపునివ్వడం జరిగింది నియోజకవర్గ ప్రజలు ఇంకా గువ్వల బాలరాజుపై కోపం పోలేదు కాబట్టే ఇప్పుడిప్పుడే అచ్చంపేటకు రావద్దని గౌరవ పోలీస్ డిపార్ట్మెంట్ కూడా విజ్ఞప్తి చేశారు అయిన పెడచెవిన పెట్టకుండా రావడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేయకూడదు అని చెప్పారు నువ్వు ఎన్ని ప్రయత్నాలు చేసినా నిన్ను అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు తిరస్కరించారు కాబట్టే ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రతిపక్ష నాయకుడిగా సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుంది అని చెప్పారు.



# డిబిఎం 59 కెనాల్ మీద అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 18:**

డిబిఎం 59 కెనాల్ మీద అక్రమంగా నిర్మించిన పాఠశాల ప్రవేశ ద్వారము మరియు కెనాల్ మీద కంచెలతో నిర్మాణం చేసిన ప్రహరీని తొలగించాలని గత నాలుగు ఐదు నెలల నుండి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు ఏఈఈ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అందరికీ ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం రాలేదని సోమవారం రోజున తొర్రూర్ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ప్రదేశం దగ్గర ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు బందు మహేందర్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు,మాలోతు సురేష్ బాబు ఆప్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు,గంగాధరి సిద్ధూ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మధు ఎన్ ఎస్ యు ఐ లు మాట్లాడుతూ గత పది ఏళ్ల బిఆర్ఎస్ సర్కార్ లో ఇస్టాను సారంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి పేదలను ఇబ్బందులు పెట్టిన సందర్భం చూశామని నేడు ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములు విముక్తి కావాలని అన్నారు. డిబిఎం 59 కెనాలి కాలువ కుడివైపున 44 ఫీట్లు ఉండాల్సిన భూమి 24 ఫీట్లకే పరిమితమైందని మిగతా భూమి దాదాపు ఒక ఎకరం పాటు దారిని పోనుగొటి సోమేశ్వరరావు కబ్జా చేయడం జరిగింది అని అన్నారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు దారి కబ్జాకు గురి అయ్యింది అని తెలిసిన కూడా చర్యలు తీసుకోవడంలో చోద్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి పోనుగొటి సోమేశ్వరరావు మీద క్రిమినల్ కేసులను నమోదు చేసి అటువైపుగా దారిని తీయాలని రైతులు వేడుకుంటున్నారని అన్నారు. కబ్జా చేసిన వ్యక్తి మీద చర్యలు తీసుకోకుండ అట్టి విషయం తెలియజేసిన వారిపైన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నాయకులు అన్నారు. పాఠశాల విద్యార్థులు కాలువలో పడకుండా పాఠశాల బౌండరీ లోనే కంచెను వేసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు శుక్రవారం లోగా చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘ నాయకులే అక్రమంగా నిర్మించినటువంటి కంచెలను పాఠశాల ప్రవేశద్వారాన్ని తొలగిస్తారని అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోతే రైతులను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బందు వెంకన్న,యాసారపు మల్లేష్ ,బంధు యాకయ్య విద్యార్థి సంఘ నాయకులు సాయి కిరణ్, హరీష్, గణేష్, ప్రణయ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.